నిరుపయోగంగా టీటీడీ కల్యాణ మండపం

కల్యాణ మండపం ఆవరణలో గడ్డిమేస్తున్న గొర్రెలు, మేకలు

ఒకప్పుడు నిత్యం భాజాభజంత్రీల నడుమ పెళ్లిల్లు, శుభకార్యాలతో కళకళలాడిన మెట్‌పల్లి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ప్రస్తుతం నిర్వహణ కొరవడి వెలవెలబోతున్నది. సుమారు 25 ఏండ్ల కిందట 63వ జాతీయ రహదారి పక్కన దాదాపు రెండెకరాల స్థలంలో కల్యాణ మండపం నిర్మించారు. కొన్నేళ్ల పాటు పెళ్లిల్లు, శుభకార్యాలతో సందడిగా కనిపించేది. ప్రస్తుతం నిర్వహణ కొరవడి ఆవరణ అధ్వానంగా మారింది. ఆవరణ గొర్రెలు, మేకలు, పందులు,తదితర జీవులతో పశువుల పాకను తలపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టీటీడీ కల్యాణ మండపాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

-మెట్‌పల్లి, జూలై 29

విద్యార్థి కుటుంబానికి పరిహారం చెల్లించాలి

పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్‌కుమార్
- పెద్దాపూర్ గురుకుల పాఠశాల ఎదుట ఏబీవీపీ నాయకుల ధర్నా

మెట్‌పల్లి రూరల్, జూలై 29: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో ఇటీవల మృతిచెందిన రాజారపు గణాధిత్య కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల పరిహారం చెల్లించాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఓ విద్యార్థి మృతి, మరో ఇద్దరు విద్యార్థుల అస్వస్థత ఘటనకు నిరసనగా పెద్దాపూర్ గురుకుల పాఠశాల ఎదుట ఏబీవీపీ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ, ప్రిన్సిపాల్‌తో పాటు నైట్ కేర్‌టేకర్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతి చెందాడని తెలిపారు. అలాగే, పాఠశాలలో గదుల్లో కిటికీలకు తలుపులు లేకపోవడంతో అందులో నిద్రిస్తున్న విద్యార్థులకు ప్రాణభయం ఉందన్నారు. గణాధిత్య కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల పరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాపాక సాయికుమార్, మాదవేణి సునీల్, మారుతి, మహదేవ్, జశ్వంత్, అక్షయ్, పవన్, అభి, మణిదీప్, విఘ్నేశ్, కిరణ్, నితీశ్, రాకేశ్, మనీశ్, నిఖిలేశ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జగిత్యాల, జూలై 29: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేశ్ మాదిగ డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దీక్షకు మాదిగ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మేకల పవన్, బొల్లారపు సూరి, బొల్లారపు రమేశ్, గొల్లపల్లి రవికుమార్, చరణ్, నక్క చరణ్, శ్రీకాంత్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

నోట్‌బుక్స్ అందజేత

జగిత్యాల, జూలై 29: జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో సోమవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాల్మీకి ఆవాసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, ఆవాసం కార్యదర్శి మదన్ మోహన్ రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చెట్‌పెల్లి మోహన్ రెడ్డి, ఆవాసం కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్ నాయకులు ప్రణయ్, ప్రతాప్, భగవాన్, చరణ్, మనోజ్, మణికంఠ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ సమ్మయ్య

జగిత్యాల అర్బన్, జూలై 29: పట్టణంలో పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి సిబ్బందికి సూచించారు. పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సోమవారం ఆమె పరిశీలించారు. పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, కొత్త బస్టాండ్ వద్ద మంచి నీటి ట్యాంక్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుధ్య వాహనాలకు మరమ్మతులు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడ్మల లక్ష్మారెడ్డి ట్రస్టు బోర్డు నియామకం

మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్, జూలై 29: పట్టణంలోని ఎడ్మల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు బోర్డు సభ్యులను నియమిస్తూ దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ట్రస్టు సభ్యులుగా మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేగుంట గ్రామానికి చెందిన కొమ్ముల లక్ష్మారెడ్డి (సంతోష్‌రెడ్డి), మెట్‌పల్లి పట్టణానికి చెందిన పోతు సత్యనారాయణ, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బర్ల లతిక, యామ చిన్న భూమయ్య, సుతారి బాలరాజు, పొట్ట రాజేశ్వర్ నియమితులయ్యారు. అలాగే, మండలంలోని గండి హన్మాన్ ఆలయ కమిటీని కూడా దేవాదాయ శాఖ నియమించింది. ఆలయ కమిటీ సభ్యులుగా ఏనుగు రామానుజం, సంపతి లక్ష్మి, ముష్కురి మల్లేశం, రేండ్ల రాజ్‌కిరణ్, మర్రిపెల్లి మనోజ్, కూకట్ల వేణుగోపాల్, చెన్నూరి సత్తయ్యను నియమించినట్లు ఆలయ ఈవో విక్రమ్ తెలిపారు. గండి హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ పాలకవర్గంతో పాటు ఎడ్మల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు బోర్డు నూతన పాలకవర్గ సభ్యులు గండిహనుమాన్ ఆలయ ఆవరణలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో విక్రమ్ తెలిపారు.

ఎస్సారెస్పీ చీఫ్ ఇంజినీర్‌తో మాట్లాడిన ఎమ్మెల్సీ

జగిత్యాల, జూలై 29: ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయాలని చీఫ్ ఇంజినీర్‌తో ఎమ్మెల్సీ రమణ మాట్లాడారు. జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లోని మాజీ జడ్పీటీసీలు కొల్ముల రమణ, సొల్ల భీమన్న, సింగిల్ విండో మాజీ చైర్మన్ సత్యంరావు సోమవారం ఎమ్మెల్సీ ఎల్ రమణను కలిసి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించాలని విన్నవించారు. దీంతో ఆయన ఎస్సారెస్పీ చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించారు.

చినుకు పడితే చిత్తడే

ప్రభుత్వ కార్యాలయాల ఎదుట బురదమయమైన రహదారి

కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్‌లో గల సబ్ ట్రెజరీ, ఐకేపీ, తహసీల్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ముందు ఉన్న రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నది. నిత్యం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు, ప్రజలు కోరుతున్నారు.

-కోరుట్ల రూరల్, జూలై 29

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

మంత్రికి మొక్క అందజేస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల, జూలై 29: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణానికి కార్పొరేషన్ గ్రాంట్ రూ.3 కోట్ల 50 లక్షలు, ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి రూ.3 కోట్ల 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. 70 శాతం పనులు పూర్తి కాగా, ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన కార్పొరేషన్ గ్రాంట్ నిధులు రూ. కోటీ 24 లక్షలు, ఎస్జీఎఫ్ గ్రాంట్ నిధులు రూ. 3 కోట్ల 50 లక్షలు విడుదల చేయాలని కోరారు.

శిథిలావస్థలో వెల్దుర్తి పశువైద్యశాల

శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనం

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తిలోని పశువైద్యశాలను ఓ పెంకుటింట్లో నిర్వహిస్తుండగా శిథిలావస్థకు చేరింది. వర్షాలకు ఎప్పుడు కూలుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువైద్యశాలకు వెల్దుర్తితో పాటు వంజరుపల్లె, గొల్లపల్లె, నర్సింగాపూర్, మోతే గ్రామాల రైతులు తమ పశువులను చికిత్స కోసం తీసుకువస్తారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణానికి కృషి చేయాలని ఆయా గ్రామాల పాడి రైతులు కోరుతున్నారు.

-జగిత్యాల రూరల్, జూలై 29

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ **Nagarapu Devender**, S/o. Chinna Mallaiah, my spouse Name is Nagarapu Bagya Laxmi, H.No. 4-5-1/1, Gambhiraopet, Rajanna Sircilla Dist, my spouse Name is changed as **Nagarapu Bhagya.**
NTK-325513

CHANGE OF NAME

★ **I NALUMAS SHRIMATHI** (Old Name) R/O. 6-44,MEDIPALLI, JAGITYAL. Hence changed my name as KOTAGIRI **NISHITHA W/O. KOTAGIRI NAGESH** (New Name)
NTK-326207

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటుకం రమేశ్

జగిత్యాల టౌన్, జూలై 29: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటుకం రమేశ్ కోరారు. జిల్లా కేంద్రంలోని గ్రావిటి పాఠశాలలో టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటుకం రమేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయిని విజయానంద రావు, నాయకులు ఓదెల శేఖర్, శ్రవణ్‌కుమార్, రమేశ్, అహ్మదుల్లాఖాన్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వృద్ధురాలికి మాత్రలు అందజేస్తున్న వైద్యాధికారి

సారంగాపూర్, జూలై 29: గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి శివకుమారి సూచించారు. మండలంలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే, పెంబట్ల గ్రామంలో జ్వర సర్వే చేపట్టారు. సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కుద్దుస్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన గోదావరి వరద ఉధృతి

ధర్మపురి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ధర్మపురి, జూలై 29: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ధర్మపురి వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ధర్మపురి వద్ద స్నాన ఘట్టాలను ఆనుకొని ప్రవహించగా, స్నానాలకు వచ్చిన భక్తులను పోలీసులు అప్రమత్తం చేశారు. రాయపట్నం వద్ద పాత వంతెన పూర్తిగా మునిపోయింది. అధికారులు నది పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ల కుటుంబాలకు అవగాహన

కోరుట్ల, జూలై 29: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్ల కుటుంబాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ, ప్రమాదాల నివారణకు డ్రైవర్ల విధి నిర్వహణ సమయాల్లో కుటుంబసభ్యులు అందించాల్సిన సహకారం, జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ వర్దిలాల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, సూపర్‌వైజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు

కథలాపూర్: కిడ్జీ ఎలైట్ పాఠశాలలో బోనాల వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కథలాపూర్, జూలై 29: మండల కేంద్రంలోని కిడ్జీ ఎలైట్ పాఠశాలలో సోమవారం బోనాల వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెగడపల్లి, జూలై 29: మండల కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో సోమవారం బోనాల వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జులు లింగాచారి, శ్రీనివాస్, గంగరాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సత్కారం

డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు

మెట్‌పల్లి, జూలై 29: ఆర్టీసీ మెట్‌పల్లి డిపో మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దేవరాజును జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, ఉపాధ్యక్షుడు గాజెల్లి రాందాస్, ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

రాయికల్, జూలై 29: రాయికల్ నుంచి రామోజీపేటకు వెళ్లే దారిలో బ్రిడ్జి దగ్గర రోడ్డు వర్షాలకు దెబ్బతిన్నది. దీంతో మున్సిపల్ సిబ్బంది సోమవారం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రోడ్డు మరమ్మతు పనులను మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, కమిషనర్ చిరంజీవి పరిశీలించారు.

రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

ధర్మపురి, జూలై 29: ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సొళ్ల భీమయ్య కోరారు. ఈసారి అనుకున్న స్థాయిలో వర్షాలు పడకపోవడంతో గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించి, పంటలను కాపాడాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

మేడిపల్లి, జూలై 29: బీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, వన మహోత్సవం కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్‌కుమార్, కళాకారులు ఎములవాడ మహిపాల్, మల్లిక్‌తేజ, రాజేందర్, అశోక్, సురేశ్, ప్రకాశ్, రాజ్‌కుమార్, రాజేశ్వరి, రమ్య పాల్గొన్నారు.

చిన్నారులకు కౌన్సెలింగ్

జగిత్యాల(మల్యాల), జూలై 29: మల్యాల మండలంలోని సూరప్ప చెరువులో చిన్నారులు గాళాలు వేసి చేపలు పడుతుండగా ఎస్ఐ నరేశ్ కుమార్ వెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు. చిన్న పిల్లలు చెరువుల వద్ద రావద్దని సూచించారు.

సెల్‌ఫోన్ పోతే ఆందోళన చెందవద్దు

జగిత్యాల కలెక్టరేట్, జూలై 29: మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా ఆందోళన చెందవద్దని, సెల్‌ఫోన్ రికవరీ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొబైల్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనప్పుడు సీఈఐఆర్ పోర్టల్ వెబ్‌సైట్ (https://www.ceir.gov.in) లోకి వెళ్లి ఫోన్‌ను బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 411 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు వెల్లడించారు.

పశు వైద్యాధికారిగా పూర్ణచందర్

జగిత్యాల రూరల్, జూలై 29: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస పశువైద్య ఉపకేంద్రం వైద్యాధికారిగా కందుకూరి పూర్ణచందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పశువైద్యాధికారిని సిబ్బంది, పాడి రైతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కోరుట్ల, జూలై 29: పట్టణానికి చెందిన గాంధారి శ్రీవిద్య అనే చిన్నారి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. చికిత్స కోసం లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం శ్రీవిద్య కుటుంబసభ్యులకు రూ. 5 వేలు అందజేశారు. ఇక్కడ క్లబ్ ప్రతినిధులు మహేందర్, నరేందర్, జగపతిరెడ్డి, తదితరులున్నారు.

రాయికల్, జూలై 29: పట్టణానికి చెందిన మున్సిపల్ విశ్రాంత పారిశుధ్య కార్మికుడు నారాయణ భార్య సోమవారం మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పరామర్శించారు. చైర్మన్ హన్మాండ్లు రూ., 5 వేల నగదు అందజేశారు. ఇక్కడ వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, అచ్యుత రావు, కౌన్సిలర్ వల్లకొండ మహేశ్ గౌడ్, తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురి నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూలై 29: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువైంది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామి వార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, జూలై 29: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో సోమవారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

రక్తదానం

కోరుట్ల, జూలై 29: పట్టణంలోని దవాఖానల్లో చికిత్స పొందుతున్న సహదేవ్, శ్రీనివాస్, సుమలతకు సోమవారం అత్యవసరంగా రక్తం అవసరమైంది. కాగా, విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదళ్ సభ్యులు శివ, అజయ్, శ్రీకాంత్ వెళ్లి రక్తదానం చేశారు. రక్తదాతలను సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజు అభినందించారు.

గురుకులంలో మౌలిక వసతులు కల్పించాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 29: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వసతులు కల్పించాలని సుప్రీంకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్ ఫోన్‌లో కలెక్టర్ సత్యప్రసాద్‌ను కోరారు. ఇటీవల గురుకులంలో ఓ విద్యార్థి మృతి, ఇద్దరు అస్వస్థతకు గురి కాగా, సోమవారం ఆయన పాఠశాలను సందర్శించారు. సిబ్బంది, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌కు ఫోన్ చేసి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విన్నవించగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని దవాఖాన డైరెక్టర్‌ను ఫోన్ ద్వారా కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, సురభి అశోక్, రయీస్ తదితరులున్నారు.